# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 8




పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్





# పోలింగ్ 84.83%

## జిల్లాలో నమోదైన పోలింగ్ శాతం ఇది..

- మహబూబాబాద్ నియోజకవర్గంలో 82.34శాతం,
- డోర్నకల్ నియోజకవర్గంలో 87.73శాతం
- పోలీస్ పహారా నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలు
- రేపు ఎన్నికల కౌంటింగ్
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాట్లు

8

*జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 84.83 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. డోర్నకల్ నియోజకవర్గంలో 219,264 ఓటర్లు ఉండగా, 1,92,365 మంది(87.73శాతం), మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో 2,53,342 మందికి 2,08,598 మంది(82.34శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తికాగానే అధికారులు ఈవీఎంలను తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో పోలీస్ పహారా నడుమ భద్రపరిచారు.కాగా, ఆదివారం జరిగే కౌంటింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. కౌంటింగ్ నిర్వహించే తెలంగాణ గురుకుల పాఠశాలను శుక్రవారం కలెక్టర్ శశాంక సందర్శించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.*

- మహబూబాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)

# అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు..

- గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే..
- కాంగ్రెస్ పార్టీ పేదలకు ఏమీ చేయలె..
- ఎడ్యుకేషన్ హబ్‌గా మానుకోట
- బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్

8

‘ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది.. మళ్లీ కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారు’ అని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, 1957 నుంచి ఇలానే జరుగుతూ వస్తున్నదని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

- స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 1

- మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి
- స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తది
- 1957నుంచి ఇదే రిపీట్
- ఇక్కడ బీఆర్ఎస్ విజయం ఖాయం
- బీఆర్ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశారు
- వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా
- స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

మధ్య పేజీలో

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

# భారీ మెజార్టీతో గెలుస్తా

- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాయం
- నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

మధ్య పేజీలో

సీఎం కేసీఆర్, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఐదోసారి భారీ మెజార్టీతో గెలుస్తానని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ధీమాగా చెప్పారు. అలాగే రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. తన కోసం అలుపెరగకుండా కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని.. అలాగే గెలుపు కోసం కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. - హనుమకొండ, డిసెంబర్ 1



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్